


# 14

## సుంకోజి దేవేంద్రాచారి

కుడివైపు తిరగండి..పాతిక అడుగులు వేయండి..చాలు..యిదే గానుగచింతమాను. తాతల కాలంనించీ వుంది. కింద చల్లటి నీడలో నల్లటి గుండ్లు. యింతదూరం నడచిందానికి అలసటగా వుందా..? జాగ్రత్త..జారుతుంది..పెద్దగా వుండే గుండు.. ఆఁ..అక్కడే కూర్చోండి. అటువైపు వెళ్లకండి.. కంపలుంటాయి.. నోరు చవిచెడిపోయిందా..ఫర్వాలేదు. తీసుకోండి. కింద రాలిన చింతకాయలు..ఎవరు ముందెత్తుకుంటే వాళ్ళవే..

మార్చి నెలకదా. పిల్లలకు పరీక్షలు అనుకుంటారేమో. అలాంటి అనుమానాలు వద్దు. మాకు ఏ నెలయినా ఒకటే.. ఆటలు, చదువులు జోడు గుర్రాలు. ఏదీ ఆగదు.

క్రికెట్ కిట్లూ, టెన్నిస్ బ్యాట్లూ.. పెద్ద ప్లే గ్రౌండ్..

మీ కళ్ళముందు యేవేవో కదులుతున్నట్టున్నాయి..

మీ మనసులో యేవేవో మెదులుతున్నట్టున్నాయి..

మీరింకా మా ఆటల సామ్రాజ్యంలోకి అడుగు పెట్టలేదు. అంచుల దగ్గరున్నారు. మనమిప్పుడు అంచుల దాటబోతున్నాం.

# యిరుకుమాను



అలసట తీరిందా..? లేవండి పోదాం. పదడుగులు వేయండి చాలు.

నడుమెత్తు రాళ్ళతో వున్న తట్టి. తట్టికి మధ్యలో యిరుకుమాను.

అరరే..యిరుకుమాను మధ్యలో రాళ్ళు వేసి మూసేశారే..!

కూసం మింద చేతులు పెట్టండి.

ఒక్కయెగురు యెగిరి తట్టిని యిలాదాటండి.

క్షమించాలి. మా ఆటల సామ్రాజ్యంలోకి మిమ్మల్ని తట్టి దుంకించి తీసుకెళ్తున్నాను. యెడమ వైపున్నదే.., రంగు వెలసి, నెర్రెలు చీలిన గోడలతో.. అదే ప్రాథమిక పాఠశాల. సరిగ్గా యిరవై యేళ్ళ క్రితం..యిక్కడ పేడ దిబ్బలు.. పక్కన ఖాళీ స్థలం.. అక్కడ పిల్లలు..

✿ ✿ ✿

"చూస్కోండి..ఈసారి నాది తోకా" అంటా యెడమచేతి బొటనేలు కింద ఆనించి, నడిమేలు దగ్గర గోలీని పెట్టి, కుడిచేత్తో యెనిక్కి లాగి చూస్తాండా..., బారడు దూరంలో వుండే యింగో గోలీని.

"బలే గుప్తి చూసేవోడుబ్బా యీడు.. యెయ్‌రా గోలీని" అన్నాడు జనన్న.

సురేంద్రన్న, మదన, చంద్రన్న, దస్తకీర్, యిమాంసేన్, చోటే..అందురూ నన్నే చూస్తాండారు. వాళ్ళందరిదీ తోకా, తొంబై,నూరు అయిపోయిండాది. యింగా అయిదారుమంది పిలగాళ్ళు సుట్టకారం నిలబడుకోనుండారు.

గోలీని యిస్పీడుగా యేసినా..యెంత.., యెంటికంతలో తప్పోయింది జనన్న గోలీకి.

"మైబీ ఖేళ్‌తూc..మైబీ ఖేళ్‌తూc..నేనాడతా" అరస్తా వస్తాండాడు మస్తాన్.

"గుడిగేదానికి రాసిండాది..రా" అన్నాడు సురేంద్రన్న.

అందరూ కిసక్కన నొగినారు.

మస్తాన్ వచ్చి యిరుకుమానుకాడ ఒక్కక్షణం ఆగినాడు. సందులోనించీ రాలా వాడు. యిరుకు మాను కూసంమింద రెండుచేతులు పెట్టినాడు. అలాగ్గా ఎగిరి తట్టిమింద నుంచి ఈ పక్కకు దుంకినాడు.

"కమ్మారపల్లెకు పోయిన్నే..నేనాడతా" అన్నాడు గసపోస్తా.

జనన్న నా గోలీని కొట్టేసి "నూరు" అన్నాడు.

అందరిదీ అయిపోయిండాది.నేనుగుడగాల.

"నువ్వేడికి పోతే మాకేం వాయ్.. మేమడిగి నామా?" అన్నాడు జనన్న.

"నేనాడతాన్నా..నాకాడ గోలీ వుండాది" అంటా చెడ్డీ జోబీలోనించీ గోలీని బయటకుతీసినాడు.

"అల్లా గుడగాలని రాసినాడు.. మాది అయ్యింది..మీరిద్దరే వుండేది..ఆడండి" అన్నాడు యిమాంసేన్.

నాకన్నా ముందే అల్లికాడికి పోయినాడు మస్తాన్. నేనూ పోయినా. ఆట్నించి బద్దికాడికి గోలీలు ఏసినాం. బద్దికి దెగ్గిర్లో నా గోలీ వుండాది. నా గోలీకన్నా మూరడు దూరంలో మస్తాన్ గోలీ వుండాది. నేను నొగతా నా గోలీని బద్దిలో ఏసి"తోకా" అన్నే మస్తాన్ తిక్కు చూస్తా.

"ఆడు..ఆడు.. బద్దిలో ఎవురయినా ఏస్తార్లే.." ఎగతాలిగా అన్నాడు మస్తాన్.

నాకు రోసం పొడసకచ్చింది.

"చూడు నీ గోలీ ఏమయితిందో.." అంటా బొటనేలును బద్ది గడ్డన పెట్టి, నడిమేలుకు గోలీని ఆనించి గుప్తిగా చూస్తాండా.

"చూద్దాంలే ఎయ్..జానడు దూరంలో వుండేదే కొట్టలేవు. నాదేం కొడతావు" మళ్ళా ఎగతాలి చేసినాడు వాడు.

"సరే..చూడు" అని యిడిసినా గోలీని.

వాడి గోలీని టప్‌మని తగిలింది నా గోలీ.

"యేమి కొట్టినాడురా యీడు" అన్నాడు దస్తకీర్.

"ఆc..అది గుడ్డేటులే"అన్నాడు మస్తాన్.

నా గోలీ దెబ్బకు వాడి గోలీ బార దూరం పోయిండాది.

"గుడ్డేటా..చూస్తాండు" అన్నాను పెద్ద పోటుగాని మాదిరిగా.

"రేయ్ జనా..మీ అక్క గొడ్లు తోలుకోని, గడ్డిమోపు ఎత్తుకోనొస్తాందిరా..యెదురుపో" అనింది క్రిష్ణమ్మత్త అప్పర్ సాబ్ యింటి మలకువ కాడ నిలబడుకోని.

"పోతాలే పోమ్మా" బదులిచ్చినాడు జనన్న. ఆట్నించి కదల్లా.

పొద్దు దేవరకొండమింద పదిబారల యెత్తులో వుండాది. గానుగచింతమాను నీడ మా మింద పడతాండాది. యిద్దురు పిలగాళ్ళు యిరుకు మాను రెండు కూసాల మింద కుచ్చోని, కాళ్ళు యేలాడేసుకోని మా ఆటను చూస్తాండారు. మంజుల, గొస్పిర్ అంటేసుకునే ఆట ఆడతాండారు. తట్టికి ఆ పక్కకు, ఈ పక్కకు యిరుకుమాను సుట్టకారం తిరగతాండారు.

సందేళ తోసిండే చెత్తను తీసుకోనొచ్చి దిబ్బలో యేసింది యశోదత్త. ఆడే నిలబడుకోని మా ఆటకళ్ళా చూస్తాండాది.

గోలీకి గురిచూసి ఏసినా..తగల్లా.

"పొద్దు గూకులూ తగల్దాదిలే..వుండు. నేనుగూడా తోక చేసుకుంటా" అంటా మస్తాన్ గోలీని బద్దికల్లా యేసినాడు. వాడి గోలీ బద్దికి మూరడు ఆపక్కకు పోయి నిల్చింది. నా గోలీని బద్దికి ఈ పక్క మూరడు దూరంలో వుండేటిగా యేసినా.

బద్దిలోకి గోలీని ఏసేదా, వద్దా అన్నెట్టు చూసినాడు.

''దాల్‌నక్కోరే..గిర్‌తానీ'' అన్నాడు యిమాంసేన్.

"యేసెయ్‌రా పడతాది. అంత దగ్గరున్నే యెయ్యలేవా?" సురేంద్రన్న యెక్కబెట్టినాడు వాన్ని.

"పడకపోతే వాడు నా గోలీని కొట్టేస్తాడు"

"వాడి మొగం..యింతకు ముందంటే గుడ్డేకన తగిలింది. వాన్నింటి యాడవుతాదిలే. యెయ్..బద్దిలో పడిందంటే తొంబై నూరు కొట్టే యచ్చు." యింగా బాగా యెక్కబెట్టినాడు సురేంద్రన్న.

"నక్కోరే.."అంటానే వుండాడు యిమాంసేన్.

గోలీ బద్దిలో పడాలని యేసినాడు మస్తాన్. అది బద్దిలో పడి లేచి బెత్తెడు యీ పక్కకు వచ్చి

నిల్చింది. నా గోలీకి దెగ్గిరిగా వుండాది.

"ఆఁ..కొట్టలేదులే" అన్నాడు మస్తాన్.

"కొట్టలేనా.." అని నేలలో రెండు చేతల్ను అద్ది రుద్దినా. వుఫ్..అని చేతలకుండే మన్ను వూపినా.

"చాల్లేగానీరా..అంత దెగ్గిరుండే దానిగ్గూడా యింత జెయ్యాల్నా"అన్నాడు జనన్న.

నా గోలీతో కొట్టినా. వాని గోలీ టప్‌మంటా రెండు మూరల దూరం పోయి నిలబడింది. నా గోలీ బద్దిలో పడి పైకి లేచి వొరగడ్డాన నిలబడింది. నా గుండెకాయయితే గోలీ బద్దిలో పడతానే ఆగిపోయింది. అది పైకి లేస్తానే మళ్ళా కొట్టుకు నింది. వాని గోలీని తగల్తానే నా గోలీ బద్దిలో పడింటే 'బచ్చా'. నేను దొంగయిందు.

"చూసినావారా..నా దెబ్బ" అన్నాను.

"కొంచెమున్నింటే తెల్సిందు పిల్లోని సంగతి.. యింగా ఆడతాం కదా.. అప్పుడు చెప్తా నీ పని" అన్నాడు మస్తాన్.

"కొం(డ్రెడ్డన్న యాడరా.." అడిగినాడు సురేం(ద్రన్న.

"ఆ మామ పీలేరికి పోయిండాడు. రేత్తిరికి వస్తాడు" చెప్పినా.

మస్తాన్‌ను గుడిగించుకుంటా సాయిబుల ఈడింటీ జెండామాను కాడికి పోయినాం. మస్తాన్ వోళ్ళమ్మ చూసింది.

"సువ్వర్‌కీ బచ్చే..నీ కోసరం చూసుకోనుంటే గోలీలాడతావేంరా" కట్టి తీసుకోని అరస్తా వచ్చింది.

మస్తాన్ గుండంకళ్ళా పరిగెత్తాపోయినాడు.

✿ ✿ ✿

సాయిబుల వీధిని దాటుకోని వచ్చాం కదా..

కప్పుల్లేని పూరిండ్లు..మొండిగోడలు.. రంగు వెలసిన మిద్దెలు..పూత పూయని కాలనీ యిండ్లు..యింకొంచెం ముందుకు పదండి.. యిదే పీర్లచావిడి.. యిక్కడే మతాలను మరిచి మనుషులు పీర్లను గుండెలకు హత్తుకునేది.. చావిడిలో పైన వేలాడుతున్నాయే క(ర్రలు..,వాటి మధ్యలో పీర్లున్నాయి దీర్ఘ ని(ద్రలో..

యిక్కడే కూర్చుందామా.. సరే.. యిం కొంచెం ముందుకు పోదాం..

పదదుగులే.. యిదే రామాలయం..

ఎంత ఎండలకాలం అయినా యిక్కడ అరుగుల మీద చల్లగా వుంటాది. చాలామంది ఎండాకాలం యిక్కడ పదు కొంటారు. సాయం(త్రా లయితే మగవాళ్ళు అరుగులమీద కూర్చుంటారు.

యెదురుగా గుండం.. పక్కన కాదర చింతమాను. గుండం దగ్గరా,చింతమాను కిందా పిల్లలు.. రా(త్రి పెద్దోళ్ళు అరిచేదాకా ఆటలే ఆటలు..

✿ ✿ ✿

"వోన్ని అంటేసే రావల్ల" కొం(డ్రెడ్డి మామ గట్టిగా చెప్పినాడు.

కుంటేట ఆడతాండాం. మా పెద్దావొద్ది కొం(డ్రెడ్డిమామ. మేమిప్పుడు కుంటేతిక్కు వుండాం. గుండంకాడ గుం(డ్రోతంగా పెద్దగీత గీసిందాం. గీతలోపల ఆ పక్కోళ్ళుండారు. మేము కుంటాల్సి నోళ్ళం ముగ్గురమే వుండాం. ఆ పక్క జనన్న దొరకనే లేదు. చిట్టక్క వుండాది. మేకల బాబన్న వుండాడు. వాళ్ళు ముగ్గురూ దొరకనే దొరకరు. బళే గుంపిస్తారు. కుంటే వాళ్ళకు కాళ్లనొప్పులు వస్తాయి.

"వస్తాండా టెంకాయ్.." అరిచినా.

"రావచ్చు వంకాయ్" అన్నారు.

కుంటతా పోయినా. జనన్న గుంపించింది గుంపించిందే. దొరకనేలే. కుంటీ కుంటీ కాలు నొప్పెత్తుకునింది. దప్పికగా వుండాది. ఎడమకాలి పాదంమింద కుడికాలు పెట్టి నిలబడుకున్నా.


"హే..హే...హే.." అంటా వాళ్ళ పక్కోళ్ళు ఎగతాలిగా నవ్వతాండారు. జనన్న మన్నెత్తుకోని నాకాళ్ళకేసి కొడతాండాడు. దాంట్లో వుండే సన్నసన్న రాళ్ళు సురసురామని తగల్తాండాయి. ఎట్లన్నాగానీ.., అంటేయాల అనుకున్నా. పండ్లు బిగబట్టుకోని, రెండు చేతులూ సాంచుకోని కుంటతా పోయినా. జనన్న గుంపించబోయి కాలుజారి కిందపన్నేడు. నేను ఆయన్న మింద పన్నే. యిద్దరం ఔటయినాం.

యిజియ కుంటతా పోయి చిట్టెక్కను అంటేసే సింది. కొం(డ్రెడ్డిమామ బాబన్నను అంటేసేసి నాడు.

"మీ నెత్తిన తట్ట దించేసుకున్నారు" అన్నారు వోళ్ళు.

"వేరే ఆట ఆడదాం"అన్నాడుకొం(డ్రెడ్డిమామ.

సరేసరే.. అన్నామంతా.




రామునిగుడికాద అరుగులమింద చానా మంది మొగోళ్ళు కుచ్చోనుండారు.

"ముక్కులు గిల్లే ఆట ఆడదామా?" అన్నాడు కొం(డ్రెడ్డిమామ.

"యేంబా..ముక్కలు గిల్లేఆట, కండ్లు మూసిపెట్టే ఆట..యెల్లకాలమూ యింతేనా..బతుకు గురించి అక్కర్లేదా..మిరపతోటలో యెవురియో మేకలు పన్నేయంటపో.."అరిచింది పద్మావతత్త గట్టిగా.

"మీరాడు కోం(డా.."అంటా లుంగీని యెగ్గట్టుకుంటా పరిగెత్తా పోయినాడు నలభై సంవత్స రాల కొం(డ్రెడ్డిమామ.

సురేం(ద్రన్న, శివన్న, సంజీవ, సుదాకరు.. యింగో అయిదారుమంది దిగవీది పిలగాళ్లంతా జిల్లాంకోడి ఆడేదానికి వచ్చినారు. జనన్నోళ్ళంతా వాళ్ళ యెనకంటీ చింతచెట్లకాపక్క బీట్లోకి పాయిరి. ఆడపిల్లోళ్ళంతా అన్నే వుండిపాయిరి.

ఆ పక్క పోయి జిల్లాంకోడి ఆడాల్నా.. యీన్నేయిళ్ళతో ఆదుకోవాల్నా.. అర్థంకాలా.

చిన్నబుజ్జి, (ప్రమీల వొగరిచేతల్ను వొగరు యింటూమాదిరిగా పట్టుకోని, కాలి ఏళ్ళు తాకించు కోని, ఎనిక్కి వంగి గి(రన తిరగతా 'సారసక్కా సవరా బండి' ఆడతాండారు. వాళ్ళను చూసి పెద్ద బుజ్జి, యిజియ గూడా ఆడతాండారు. ఆడపిల్లోళ్ళం దరూ అదే ఆటకు మళ్ళిరి.

నమిషా వచ్చింది. మేమిద్దరం చేతులు పట్టుకోని సారసక్కా సవరా బండి ఆడతాండాం.

"గేయ్ నమిషా.. యిదరాగే" అంటా వాళ్ళమ్మ వచ్చింది.

పిలస్తానే పోకపోతే వాళ్లమ్మ వుతికేస్తాది. నమిషా ఆడకుండా పరిగెత్తా పాయ. గుండంకాడ అందురూ గుం(డ్రోతంగా తిరగతాంటే దుమ్ము లేస్తాండాది. గసయినోళ్ళు కొంచెపు నేలమింద కుచ్చొంటాండారు.

"రేయ్..యిట్లరా.." అమ్మ అరిచింది యింటికాన్నించే.

యింటికి పోకుండా పరిగెత్తా జిల్లాంకోడి ఆదే తావుకు పోయినా.

చానామంది మగపిల్లో ళ్లంతా అన్నే వుండారు. పెద్దో ళ్లంతా జిల్లాంకోడి ఆడతాండారు. నాయట్లా పిల్లోళ్లంతా కుచ్చోని ఆట చూస్తాండారు.

అది పల్లెకు ఆనుకోని తూరూగా ఉండే బీడు. బీడుకు మూడు తిక్కులా చింత చెట్లుం డాయి. తూరూగా వుండే చింత



చీరాల సహజసాహితి ఆధ్వర్యంలో ప్రముఖ కథా రచయిత శ్రీ వడలి రాధాకృష్ణ రచన "మనసు మూలాల్లోకి..." కథల సంపుటి ఆవిష్కరణ దృశ్యం. చిత్రంలో డా॥కె.వి. నరసింహారావు, శ్రీ. కె.ఎస్.టి.శాయి, శ్రీ కొత్తమాసు శ్రీనివాసరావు, లయన్ కాకరపర్తి వెంకటేశ్వర్లు, డా॥కె.వి.యస్. ఆచార్య, ఆవిష్కర్త శ్రీ బి.హనుమారెడ్డి, డా॥ సుమారం శ్రీనివాసులు, రచయిత వడలి రాధాకృష్ణ, శ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులు, శ్రీ కె.రఘులను చూడొచ్చు.

చెట్లకింద దిబ్బలుండాయి.

శివన్న దెగ్గిరికి పోయి నేనాడతా అని అడిగినా. యెవురూ పట్టించుకోలా.

కొంచేపు నిల్చుకున్నా. నా బాణం గుర్తొచ్చింది. పద్దన తయారు చేసినా. బాణం యిడిసినానంటే యెంతదూరం పోతాదోలే.. అమ్మ నన్ను తాలాడతా గుండంకాన్నించి మేముండే తిక్కు వస్తాండాది. నేను యింగోదోవంటీ పరిగెత్తా యింటికి పోయినా. నాయన యింగా యింటికి రాలా. అమ్మ వూరిమిండి కోసరం చెనిగ్గింజలు యేంచి చాటలో యేసిందాది. కొన్ని తీసుకోని జోబీలో ఏసుకున్నే. తలుపు ఎనకాలుండే బాణం, పుల్లలు తీసుకోని పరిగెత్తతా బీట్లోకి పోయినా.

బాణం చూస్తానే గాస్పేర్, వేను, చాను, గోపాల నా దెగ్గిరికి వచ్చినారు.

"యీ బాణంతో యేస్తే.. ఆకాశిమంత ఎత్తు పోతాది పుల్ల" అన్నా పెగ్గిగా.

"యెయ్..యెయ్..చూద్దాం" అన్నాడు గాస్పేర్.

"లవకుశలో మాదిరిగా బాణంలోంచి అగ్గి వస్తాదా" అడిగినాడు వేను.

"దానికి మంత్రం వచ్చిండాల. నాకు ఆ మంత్రాలు రావు" అన్నాను.

యెదురు బరగను వంచి నులక కట్టినా. నులక లాగి వదిలితే టింగ్..అంటాంది.

"యేదీ..యెయ్ చూద్దాం ఆకాశమెత్తు " అన్నాడు గోపాల.

యింగా యిద్దురు ముగ్గురు పిల్లగాళ్ళు వచ్చి నా సుట్టకారం నిలబడుకోని బాణం చూస్తాండారు.

"నాగ్గూడా ఒగటి చేసీన్నా.." అడిగినాడు రెడ్డిబాషా.

"యెదురు కట్టి, నులక తెచ్చుకో.. చేసిస్తా" అన్నా.

"బాణం యెయ్‌బా.. ఎంతెత్తు పోతుందో చూద్దాం" అన్నాడు గాస్పేర్.

యెడం చేత్తో బాణం కట్టిని పట్టుకోని, కుడి చేత్తో పుల్లను దారంమింద పెట్టి అందరి తిక్కూ చూసినా. నా చేతుల తిక్కూ, బాణం తిక్కూ చూస్తాండారు. ఆకాశం కల్లా యెగమల్లుకోని లాగి యిడ్సినా. పుల్లకు కొనాన కొంచెం చింతకాయ పెట్టిండా. పుల్ల చానా యెత్తు పోయింది.

"అమ్మో.." అన్నారందరూ.

పైకి పోయినాంక చింతకాయ రాలిపోయిందేమో.., పుల్ల గాలికి అల్లల్లాడతా పోయి చింత కొమ్మల్లో యిరుక్కునేసింది. సుట్టకారం ఉండే పిల్లగోళ్ళు పకపకా నొగినారు.

నా దెగ్గిర యింగోపుల్ల ఉండాది.

"దీంతో యిట్ల యేసినాననుకో..జనన్నోళ్ల మిద్దెమిందగా పోయి రాఘవరెడ్డోళ్ల కొట్టంకు ఆ పక్క పడతాది" అన్నాను.

"ఆc..అందూరం పోతాదా ? పోదు" అన్నాడు గోపాల.

"పోతాది..పందెమా" అన్నా.

"పందెం..రెండు కమరకట్లు.. ఓడిపోయినోళ్ళు రేపు బడికాడ తీసియ్యాల." అన్నాడు.

"సరే.." అన్నా.

గోపాల, యింగో యిద్దురు పిల్లోళ్ళు ఆ పక్కకు కొట్టంకాడికి పోయి నిలబడుకున్నేరు. నేను యీ పక్కన్నించి లాగి వదిలినా పుల్లను. జనన్నోళ్ళ మిద్దెమిందుగా ఆ పక్కకు పోయింది.

నేను తిరుక్కోని పరిగెత్తతా పోయినా..

రాఘవరెడ్డోళ్ల కొట్టంకాపక్క పడిండాది.

✿ ✿ ✿

దప్పికగా వుందా..యిదే బోరింగు. రా..నీళ్ళు తాగు..చల్లగా వుండాయా..ఎన్నితాగినా దప్పిక తీరడంలేదా..సుంకేసుల చెట్టు కొమ్మలు కొట్టేసిండారు. నీడలేదు. నాలుగడుగులు ఆపక్కకెయ్యి. అరే..రంగు వెలిసిపోయి.., కప్పుకు రంధ్రాలు పడిందే... అయినా పర్వాలేదు. కొట్టంలోపల గారమాత్రం చల్లగా వుంటాది. అక్కడక్కడా చిన్న గుంతలు...సిమెంటు పెచ్చులూడింది... మాచిన్నప్పట్నించీ యిలాగే వుంది. బడిలేని ఎండలపూట పిల్లలంతా యిక్కడే వుంటారు.

యిక్కడ కూర్చో..అలసటగా వుంటే కొంచేపు పొనుకో..కళ్ళు మూసుకో..

అలలు అలలుగా పిల్లల నవ్వులు...., మాటలు..

✿ ✿ ✿

వొంటిపూట బడి.

బడి వదలతానే చానామంది రఘోళ్ళ చిన్నబాయిలోకి యీతకు పోయినాం. సుమారుగా యిరవైమంది దాకా ఆడపిల్లోళ్ళు, మగపిల్లోళ్ళం కలిసి యీతాడతా వుండాం.

యీత కొత్తగా నేర్చుకున్నా. నీళ్లలోనించీ గడ్డకు రాబుద్ది కాలా.

గడ్డన కుచ్చోనుండే గోపాల గట్టిగా అరిచినాడు "రఘుతాత వస్తాండాడు" అని.

అందరం బాయిలోనించీ గడ్డకు వచ్చి, యెవురి గుడ్డలు వోళ్ళు తీసుకోని పరిగెత్తినాం..

"గబ్బు నా కొడకల్లారా..నీళ్ళంతా గలీజు చేస్తాండారా..యెన్నిసార్లు వాయ్ మీకు చెప్పేది యీతాడద్దని" అంటా అరస్తా దూరంనించే మట్టిపెల్లలు, రాళ్ళు బీరబీరి యేస్తా వస్తాండాడు.

రఘుతాతకు వొగరం గూడా దొరకలా.

అందరం రాఘవరెడ్డోళ్ళ కొట్టంలోకి పోయినాం.

గారమింద చల్లగా పొనుకోని బీడీ తాగ

తాండాడు కొండ్రెడ్డిమామ.

మమ్మల్ను చూస్తానే లేచి కుచ్చొంటా "యేందివాయ్..అబ్బుడే వచ్చేని నారే.. ఈతాడ లేదా?'' అడిగినాడు.

"అతాత అడనిస్తే గదా. రాళ్ళెత్తుకోని తరుముకున్నేడు." చెప్పినాడు గొస్పీర్.

"ముసిలి నాయాలికి..నేనుంటే బాగుండు..నీళ్ళలో యేసి ముంచిందు" అన్నాడు మామ.

"పోదాం పా మామా.. ఆన్నే వుండాడు" అన్నా వుత్సాహంగా.

"యిప్పుడు కాదులేరా..కాలు బెనికింది.. నడ్సలేకుండా వుండా" అన్నాడు.

వొగొగరే అందురూ వుడ్డచేరినారు.

చింత చెట్లకిందికి పోయి ఆదుకుందామంటే పొద యెండ. వొళ్లుడుకు చేస్తాదని అరస్తారు యింట్లో.

"పిల్లనాయాండ్లారా..నిద్దరబోవాలనుకుంటే చెడగొడ్తారా..వస్తే వచ్చినారు, ఒగ పొదువు కత పొడస్తా..యిప్పుండిరా" అన్నాడు కొండ్రెడ్డిమామ.

"పొట్టి పిల్లోనికి పుట్టెడు అతులు..చెప్పు చూద్దాం" అన్నాడు గొస్పీర్.

"వోరి పిల్లనాయాలా..అమాత్రం తెలీదా.?. యెర్రగడ్డలు..హ్హహ్హహ్హ..." నవ్వినాడు.

"చక్కటి మానుకు చిక్కటి గజ్జెలు" అన్నా.

"సుట్టుపక్కలా అయ్యే గదంటరా యెక్కువగా పండేది..సద్దకంకి" యిప్పేసినాడు.

"నీకు యిట్లగాదు.. ఆలోచించి అడగాల.. వుండు..ఆc..ఆc..కాలేకాలే బండమింద కర్రెద్దు పుర్రుపోసె" చెప్పుకో అన్నట్టు చూసింది యిజియ.

"పసలపండగ పోయి రెండు నెల్లు కూడా కాలా కదమ్మే..దోసెలు"

"నువ్వడుగు..మేమిప్పుతాం" అన్నా.

"ఆ కొండకు ఈ కొండకు ఒకటే గొలుసు"

"సలిచీమలు"


"చిటారు కొమ్మన తీపు మిటాయి"

"తేనె"

"వుషారుగా వుండారే..దీన్నివ్వండి చూద్దాం.. ఒగామె మంచమేసింది. మంచానికి పరదా కట్టింది. పరదా చాటున పరాయిదాని మొగున్ని పక్కలో పండేసుకుని, తన మొగునికి తాంబూలం యిచ్చింది. ఎవురామె?" అడిగినాడు మామ.

యేవేవో చెప్పినాం. యేదీ కాదన్నేడు."రేపు మద్యాన్నం దాంకా ఆలోచించుకోండి. అప్పటికీ రాకపోతే నేనే యిప్పుతా" అన్నాడు.

"యేదన్నా ఆటాడదామా" అనింది చిన్నబుజ్జి.




"యేమాట ఆడతారు...సూదీ గుండ్రాయి ఆడదాం"అన్నాడు కొండ్రెడ్డి మామ.

సరేసరే అంటా అందరం గుండ్రోతంగా కుచ్చొన్నేం.

రెండు పిడికిల్లు మడిచి వొగరిచేతులమింద యింగోరం చేతులు పెట్టినాం. అందరికన్నా పైన యిజియ చెయ్యి వుంది.

"చెట్టు కొట్టాలా వద్దా" అన్నాడు మామ.

"కొట్టు" అనింది యిజియ.

"సూదితోనా..గుండ్రాయితోనా"

"సూదితో.." అంటానే, మామ యేలితో యిజియ చేతిమింద గుచ్చి "తీ" అన్నాడు. యిజియ చేతిని తీసి యెనక పెట్టుకునింది. అందర్నీ అట్లే అడిగినారు. గుండ్రాయి అన్నెప్పుడు చేత్తో గుద్దతాం దాడు. అందురూ అయిపోయినారు. అందురూ రెండు చేతులూ యెనక పెట్టుకోనుండారు.

యిజియతో "నీ చేతులు యాడికి పోయి నాయి?" అడిగినాడు కొండ్రెడ్డిమామ.

"తలుపు మూలకు పోయినాయి" అనింది యిజియ.

"తలుపేమిచ్చింది..?"

"చెక్క యిచ్చింది"

"చెక్కేం చేసినావు?"

"పొయ్యిలో పెట్టినా"

"పొయ్యేమిచ్చింది..?"

"బూడిదిచ్చింది"

"బూడిదేం చేసినావు..?"

"దిబ్బలో యేసినా"

"దిబ్బేమిచ్చింది..?"

"యెరువిచ్చింది"

"యెరువేం చేసినావు..?"

"చెట్లకేసినా"

"చెట్లేమిచ్చినాయి..?"

"పూలిచ్చినాయి"

"పూలేం చేసినావు..?"

"అత్త కొప్పులో పెట్టినా"

"కొప్పేమిచ్చింది..?"

"పేనిచ్చింది"

"పేనేం చేసినావు..?"

"అటకెక్కించినా.."

"అటకేమిచ్చింది..?"

"తౌడిచ్చింది"

"తౌడేం చేసినావు..?"

"అవుకేసినా"

"ఆవేమిచ్చింది..?"

"పాలిచ్చింది"

"పాలేం చేసినావు..?"

"ఎర్రగా కాంచి వుట్టిమింద పెట్టింటే రెక్కల గుర్రమొచ్చి తన్నుకోని పోయింది..ఇద్దో..నా చేతులు" అంటా నొగతా రెండు చేతులూ ముందుకు సాంచింది యిజియ. మేమందరం నొగినాం.

"దోసె యేసేదా వద్దా..?" అడిగినాడు కొండ్రెడ్డి మామ.

"వద్దు.." అనింది యిజియ.

"అయితే పో.." అన్నాడు.

దోసెయ్యమంటే వొగ దెబ్బ కొడతాడు. వొగొగర్నే అట్లడగతాండాడు.

"రేయ్..వేనూ..మీ నాయన పిలస్తాండాడు" అంటా నడీదికి అపక్కన్నించి వచ్చినాడు రమణ.

వేను ఆట్నించి లేచి నడీది తిక్కు పరిగెత్తా పోయినాడు.

✿ ✿ ✿

యిక్కడినుంచి నేరుగా యిరవై బారలు నడుద్దాం.

యిప్పుడు మనం ఆటల సామ్రాజ్యం మధ్యలో వున్నాం.

అపక్కకు పదా..అవి తిమ్మారెడ్డి పెద్నాయన వాళ్ల బండలు..చాలా ఏళ్ళుగా యిక్కడే వున్నాయి. యేవయినా ఆటలు ఆడేప్పుడు, పెద్దవాళ్ళు కూర్చొనేది వీటి మీదే.. పర్వాలేదు. కుచ్చో.. చూడు..బాగా చూడు.. పిల్లల ఆటలు చూడు..విను..బాగా విను.. పిల్లల కేరింతలు విను.. పెద్దలు కూడా కనబడు తున్నారా..? నవ్వులు వినబడుతున్నాయా..? అయితే అది మొలకల పున్నమి నెల.. ఆ నెలంతా నడీది రాత్రుల్లో వూరందరికీ ఆటస్థలమయి పోతుంది..

✿ ✿ ✿

"పెద్దాగొద్దులు యెవురుంటారు..?" నొగతా అన్నాడు నర్సిమ్ములు మామ.

"నువ్వూ కొండ్రెడ్డిమామ వుండండి" అన్నాడు శివన్న.

"మేమిద్దరం గొద్దిలం..వొద్దిలు పట్టుకోని

## ప్రత్యక్షదృశ్యం

### డా॥ అయాచితం నటేశ్వరశర్మ

**గ**తించిన గతం కన్నా
కనడానికి రూపమే లేని భవిత కన్నా
వర్తమానమే బహుమూల్యం
అనుభవాల అమృతరసాలు
అహరహం హృదయంలో ఊరుతుంటే
ఆనందాలు అపారపారావారాలై
వారాలకు వారాలే
నెలలకు నెలలే
ఏళ్ళకు ఏళ్లే
అనుభూతుల కెరటాలై కనువిందు చేస్తుంటే
వర్తమానం ఒక విశ్వరూపమే
దాన్ని కాదన్నవాడు లేడు
గతాన్ని కాదన్నవాడూ
భవితవ్యం లేదన్నవాడూ
వర్తమానానికి 'దాసోహం' అనవలసిందే !
నిరంతరం జీవించే వర్తమానం
పాదరసంలా పట్టుకొంటే దొరకదు
చూస్తూ అనుభవించవలసిందే
రాస్తూ ఆనందించవలసిందే
అందుకే వర్తమానమే జగతికి ఆధారం !
అవిశ్రాంత పురోగతికి ముఖద్వారం !!

రాండి" అన్నారు యిద్దురూ నొగతా.

అందురూ వొద్దిలు పట్టుకోనొచ్చినారు. నేనూ, అల్లాబాషా అడుక్కున్నేం ఆడతామని.

పిల్లనాయాండ్లు... చేతికి దొరక్కుండా యాడంటే ఆడ దూరిపోతారు. వద్దనే వద్దన్నాడు నర్సిమ్ములు మామ.

"పోనీలే.. యీళ్ళిద్దర్నీ పెట్టుకుందాం" అన్నాడు కొండ్రెడ్డిమామ.

అప్పటికే పేర్లు పెట్టుకోని వచ్చిన్నేం. వొగరి మింద వొగరం చేతులు యేసుకోని దెగ్గిరికి పోయి "రామారావు కావాల్నా.., నాగేస్పర్రావు కావాల్నా" అడిగినాము.

"నాకు రామారావే కావాలబ్బా.." అన్నాడు కొండ్రెడ్డిమామ. నేను మామ తిక్కు పోయినా.

వొగో పక్కన పదకొండుమందుండాం.

యెన్నెల యిరగ్గాస్తాండాది. అన్నాలు తినేసి వొగొగరే వచ్చి బండల మింద కుచ్చొంటా వుండారు. మదన, నేనూ బక్కెట్టూ చొంబు ఎత్తుకోని పోయి బోరింగు కాడ నీళ్ళు కొట్టుకోనొచ్చినాం. కొండ్రెడ్డి మామ చొంబుతో నీళ్ళు ముంచుకోని గీతలుగా పోస్తాండాడు. నడీది పొడుక్కూ అడ్డంగా పదకొండు గీతలు గీసినాడు. వాటిని సమంగా రెండు బాగాలు చేస్తా మూడు నిలువు గీతలు గీసినాడు.

వానా యెండా యేసినారు.

వాళ్ళకు కాసేది పోయింది. మేం వుప్పు (మన్ను) తేవాల.

పది అడ్డగీతల్లో పదిమంది నిల్చుకున్నేరు. మధ్య గీతలో నర్సిమ్ములు మాముండాడు.

మేము పదకొండు మందీ ఈ పక్కన నిలబడుకోనుండాము. ఆ కడాకు పోయి వుప్పు తీసుకోని ఈ పక్కకు వస్తే ఒగాట గెల్చినట్టు. మద్యలో మనిషి అంటేస్తే ఔట్. అడ్డంగీతల్లో వుండే వోళ్ళు యీ పక్కన అంటేస్తే ఔట్ లేదు. గీతకు ఆ పక్క అంటేస్తే ఔట్. ఒగోరే ఆ పక్కకు దాటుకుంటా వుండారు. అల్లాబాషాను ముందర గీతలో పెట్టిండారు.

"రే. అల్లా..యీ పిల్లనాయాల్ను వొదలద్దురా.. వోన్ని వొదిల్నావంటే మళ్ళ దొరకడు" గట్టిగా చెప్పినాడు నర్సిమ్ములు మామ.

"వొదల్ను లేన్నా.." అన్నాడు అల్లాబాషా.

యేమన్నా గానీ, ఆపక్కకు పోవాలనుకున్నా. అల్లాను అట్ల గుంపించి, యిట్ల గుంపించి గీత దాటేసినా. చకచకా దాటుకుంటా ఆరో గీతకాడికి పోయినా. ఆడ అడ్డగించేసినారు. యెట్లన్నా గానీ యెల్లిపోవాలనుకున్నా. యింతలో మదన ఔటయిపాయ.

మేం గీతల్లో నిలబడుకున్నాం. వోళ్ళు వుప్పు తెచ్చేదానికి పోతాండారు. కొంచేపిట్లో వాళ్ళూ ఔటయిపాయిరి. మళ్ళా మేము.

అంతగా యెన్నెల కాస్తా చల్లగా వున్నా.., గుంపించి పరిగెత్తాలకు అందురికీ చెమట్లు పడతాండాయి. యెంచేపాన్నా వొగరూ ఆట గెల్చలా.

"యిది అయ్యేది గాదు, పొయ్యేది గాదులే. ఏదన్నా వేరే ఆట ఆడదాం" అన్నాడు కొండ్రెడ్డిమామ.

యెనకంటీనే "జక్కీక యేద్దాం" అనింది అందాకా ఆట చూస్తా నిలబడుకోనుండే బారత చిన్నమ్మ.

"జక్కీక యేద్దాం" అన్నారు చానా మంది.

పెద్దుప్పరాపట్టె ఆడేది ఆపేసినాం.

నాకయితే వుప్పరాపట్టె ఆపేది యిష్టం లేదు. జక్కీకలో నన్ను పెట్టుకోరు. తప్పట్లు కలెయ్యలేనంట. ఆడోళ్ళు, మొగోళ్ళు అందరూ కలిసి జక్కీక యేసేదానికి నలభైమంది వుండారు. అందురూ నడీదిలో పున్నమి చందమామ మాదిర్తో గుండ్రోతంగా నిలబడుకున్నారు. యిద్దురిద్దురు జంటలు జంటలుగా ఒగరి కుడిచేతిని యింగోరు పట్టుకోని యెదురెదురుగా వుండారు.

"ఆడదామా..?" అన్నాడు నర్సిమ్ములు మామ.

"ఆc.." అన్నారందరూ.

అందురూ వొక్కసారిగా కదిలి రెండు చేతుల్తో తప్పట్లు తడతాండారు. ఒగరి సుట్టకారం యింగోరు తిరగతాండారు. రెండు సార్లు తప్పట్లు తట్టినాంక, మూడోసారికి ముందరమనిషి చేతిని యీళ్ళు తాకతాండారు. తొలీగా కొన్ని తప్పట్లు కల్సలా. కొంచేపుటికి కుదురుకున్నేయి.

"యెంచేపు తప్పట్లు తడతారు. పాట పాడండి" అన్నాడు రామిరెడ్డి మామ బండమిందనుంచి. వూరు వూరంతా ఆన్నే వుండాది.

"నువ్వు పాడగూడదా.." అన్నాడు నారాయణ చిన్నాయన.

"నేను పారితే యీడెవ్వురూ వుండరు" నొగతా చెప్పినాడు మామ. అందురూ నొగినారు.

"మాటలకేం గానీ..పాడండి" అనింది పార్వతి పెద్దమ్మ.

నువ్వు పాడు..నువ్వు పాడు..అని వొగరిమిందొగరు చెప్పుకున్నారు.

నాగ్గూడా పాటలొచ్చు. నన్ను పెట్టుకోనుంటే నేను పాడిందును గదా.

"నువ్వు పాడుమ్మే.." అన్నారు జమ్మత్ చిన్నమ్మను.

"సరే" అనింది చిన్నమ్మ.

కొంచేపుటికి "యేరూ దాటించరా కోడెగాడా.. గండేరూ దాటించరా పిల్లగాడా" అంటా

పాటెత్తుకునింది.

అందరూ పాటకు వంత పాడతాండారు.

నాకయితే ఆడ చూస్తా గమ్మున నిల్చుకోని వుండబుద్దిగాలా. జక్కీక యేద్దామని వుండాది.

నర్సిమ్ములు మామ పాటెత్తుకున్నాడు.

"యేమే పిల్లా..రంగన్ పిల్లా.. నీ మొగమే సిన్నబాయ సెప్పే పిల్లా..

అల్లారు సంతాకు పోతాన్ పిల్లా..అడిగినన్ని సొమ్ములు తెస్తాన్ పిల్లా.."

నర్సిమ్ములు మామ పాటలు బాగా పాడతాడు.. సుట్టకారం కుచ్చోనుండే వోళ్ళు పాట యింటా నొక్కుంటా వుండారు.

చిన్నబుజ్జి నా దెగ్గిరికి వచ్చి "దిగవీదిలో పిల్లోళ్ళంతా జక్కీక యేస్తాండారంట. పోదామా..?" అనింది.

పదిమంది దాంకా పిల్లగాళ్ళం దిగవీది తిక్కు పరిగెత్తినాం.

✿ ✿ ✿

దోవలో రెండు తావల బండలుండాయి.. చాలా యేండ్లయి...నున్నటియి... జారతాయి.. జాగ్రత్తగా నడు. పడినా ఏం కాదులే.. అంతా యిసక. యెన్నిసార్లు పడిలేచినానో.. సుంకేసుల చెట్టు..చెట్టుకు ఆనుకోనుండే పాతకాలం మిద్దె.. మిద్దె గోడలకంతా సినిమాల పోస్టర్లు..

యిక్కడ యెడమవైపు మలుపు తిరుగుదాం..

కుడివైపు నీళ్ళబాయి..నీళ్ళు లేని బాయి..

నేరుగా పోదాం..దిగవీధికి వచ్చేసినాం.. యెడమ పక్క పూరిండ్లు.., ఆచార్లయి..వాటికాపక్క వుండే పూరిండ్లు చాకలోళ్ళయి..కుడిపక్క మిద్దిల్లు రాజారెడ్డి మామోళ్ళది.. యింకొంచెం ముందుకు పోదాం.. యిక్కడ కుడి పక్కకు తిరగదాం...నేరుగా యిప్పుడొద్దు..కొంచేపు చింత చెట్టుకింద బండమింద కుచ్చొందాం..చెట్టుకింద అవా..? పిల్లలు పోగొట్టు కున్న బలపాలు.. యిది బడి.. అది ఆట స్థలం..

✿ ✿ ✿

"అరవ నెలలూ,తెలుగు నెలలూ, యింగ్లీషునెలలూ.. అన్నీ అయిపోయి నాయి కదా.. టైమయ్యింది.. యిండ్లకు పోండిరా.." అన్నాడు బుర్రోలపల్లె అయివోరు.

టపీమని చింతకాయ పడింది. అయిదారుమంది లేచి ఆ తిక్కు పోయి నారు. వేను రిజిస్టర్ తీసుకోని సంకలో పెట్టుకున్నాడు. అయివోరు కమ్మారపల్లెకు యెల్లిపాయ. పిల్లోళ్ళంతా యిండ్లకు పోతాండారు. మేం నలుగురైదుమంది పిల్లోళ్ళం అన్నే వుండి పోయినాం...

చెట్టుకింద బండమింద కుచ్చోని రేపటిది చూచిరాత పలకలో రాస్తాండాం.

చింతచెట్లోంచి గాలికి అప్పుడొగటి అప్పు డొగటి కాయలు రాలతాండాయి. రాలినప్పుడు రాసేది వదిలేసి కాయలకోసరం పరిగెత్తతాండాం.

కొంచేపుట్లో ఆడికి చంద్రన్న, శివన్న, జనన్న, సంజీవ, సాయప్పీర్..వచ్చినారు. సంజీవ చేతిలో పుట్టాచెండు, కోడి వుండాయి. పుస్తకాలు అన్నే పెట్టేసి మేమందరం వాళ్ల దెగ్గిరికి పరిగెత్తా పోయినాం.

చింత చెట్టుకాన్నించి వుత్తరంగా అంతా బీడే.. బీడు దాటితే చెరువు. చెర్లో నీళ్ళు రొన్ని వుండాయి. ఆ రొన్ని నీళ్ళకాన్నే సాకలోళ్ళు గుడ్డలుతకతాండారు.

"అనా..అనా.. మేమాడతాంనా" అన్నాము.

"పిల్లనాయాండ్లారా..కాళ్ళకూ చేతలకూ అడ్డం పడతాంటారు.. దూరంగా పోండి" అరిచి నాడు జనన్న.

"పుట్టాచెండు తగిలిందంటే ముదరక పోతారు.. దూరంగా పోండి" కసురుకున్నాడు చంద్రన్న.

"వున్నీలే..చెండుదూరంగా పోతే తెచ్చిస్తారు" అన్నాడు శివన్న.

బీడు జాగా మద్యలో మూరడు పొడుగు, బెత్తెడు ఎత్తుతో మన్నుతోసినాము. ఆ మన్నుకు ఆపక్కా ఈపక్కా రెండు కుండలు(రాళ్ళు) పెట్టి నాము. కుండల పైన కోడి(కర్ర) పెట్టినాము. శివన్న కుండలకాన్నించి దూరందూరంగా అడుగులేస్తా వచ్చి సరిగ్గా పదికాడ ఆపినాడు. ఆడ గీత గీసినాడు. అట్లే ఆ పక్కగూడా చేసినాడు.

చంద్రన్న, జనన్న పెద్దావొద్దిలు. నేను జనన్న పక్క.

"ఆ పక్క అల్లికాడ నిలబడుకోని పుట్టా చెండుతో కోడికి ఏసినాడు మదన. అది కోడికి తగల్లా. ఈ పక్క తొలీగా నా చేతికి యిచ్చినారు. చెండు నా చేతికి అబ్బుడంలే.. కలబందనార నులకతో కుట్టిం దారు దాన్ని. రాయి మాదిరిగా వుండాది.

"కోడి ఆపక్కా, చెండు ఈపక్కా పడాల" అన్నాడు జనన్న.

అల్లికాడ నిలబడుకోని కోడికి గురిచూసి యేసినా. కుండకు తగులుకోని యెనిక్కి వచ్చింది.

"కుండ పగలగొట్టేస్తావేంరా.." అన్నాడు చంద్రన్న.

"కోడి యిరగ్గొట్టేస్తా" అన్నా.

"పెద్ద మొనగాడివేలే..యెయ్" అన్నాడు.

ఈసారి మళ్ళా అల్లికాన్నించీ గుప్తిగా చూసి యేసినా. కోడీ చెండూ ఆ పక్కన పన్నేయి. చంద్రన్న తిక్కు చూసి నొగినా. ఆ పక్క మదన ఔటయిపాయ. పక్కన కుచ్చొన్నేడు.

ఆ పక్కన్నించి శివన్న చెండు యేసినాడు. కోడి ఎగిరి కింద పడింది. నేనూ ఔటయిపోయినా. పక్కన కుచ్చొన్నే.

ఆ పక్క ఆరుమంది, ఈ పక్క ఆరుమంది వుండాం. మా పక్క యిద్దురు వుండంగానే వాళ్ళం దరూ ఔటయిపాయిరి. కుండలకాడ గుండ్రోతంగా పెద్ద గీత గీసినాడు జనన్న. వాళ్ళు ఆరుమందీ గుడిగేదానికి చెర్లోకి పాయిరి.

తొలీగా కోడీ, చెండు జనన్న తీసుకున్నేడు.

యెడమచేత్తో చెండును ఎగరేసి కుడిచేత్తో కోడితో గట్టిగా కొట్టినాడు. ఆట్నించి వాళ్ళు చెండును యిసిరి యేసినారు. అది గుండ్రోతంగా వుండే గీతలో పడలా. జనన్న మళ్ళా కొట్టినాడు. మళ్ళా కొట్టినాడు. మూడుసార్లు గీతలో పడలా చెండు.

మూడు సార్లయితానే "నేను కొడతానీప్పా" అన్నాడు కొండ్రెడ్డిమామ.

మామ యెప్పుడొచ్చి నిలబడుకున్నాడో, మేము చూడనే లే.

జనన్న నొగతా కోడీ చెండూ మామ చేతికి యిచ్చి "యీరోజంతా మీకు గుడిగే పనేలే" అన్నాడు చంద్రన్నోళ్ళతో.


మామ చెండును చానా దూరం పొయ్యేటిగా కొడతాడు. చానా సేపు ఔట్ కాదు. మళ్లా మూడుసార్లు గీతలో పడలా చెండు. నేను కొడతానీ మామా అని తీసుకున్నే.

చెండును ఎడం చేత్తో యెగ రేసి, కుడిచేత్తో కొట్టినా.

వూసుపాయ..మళ్ళా...మళ్ళా...

మూడుసార్లు వూసుపోతే ఔట్.

"యిట్లీరా వూసునాయాలా.." అని తీసుకోని చెండును యెగరేసి కొట్టి నాడు మామ.



చానా దూరం పోయింది.

"స్నేవ్..యాడమేముండాము..కొంచెం ఆ పక్కకు కొట్టు" అరిచింది సాకలోళ్ళ ఈరక్క గుడ్డలు మూటకడతా.

కొండ్రెడ్డిమామ నొగినాడు.

మామా, జనన్న మార్చి మార్చి కొడతానే వుండారు. వాళ్ళు గుడగతానే వుండారు.

"రెడ్డీ.. యీడుండావా.. బొక్కెన కుట్టేసినా.. బాయికాడికంటపో" అని చెప్పినాడు మాదిగోళ్ల యెంగటేసు వచ్చి.

"అప్పుడే కుట్టేసినావంటరా.." అన్నాడు మామ.

ఆట్నించి పడమరగా యాభై బారల దూరం పోతే పెద్దబండ. పెద్దబండకు వుత్తరం పక్కన గుడిసె. అదీ యెంగటేసుది. వూరందరికీ కపిల బానలు కుట్టేది ఆయనే... బండ పక్కనే చిన్నగుట్ట వుంది. ఆ గుట్టలో గూడా పిల్లగాళ్లం దాంకులో బూచి ఆడతాంటాం..

✿ ✿ ✿

పొద్దు గుంకతాంది..పడమరగా పోదాం.. దోవంతా నున్నటి మన్ను. పల్లేరుగాయలుంటాయి.. అయినా యేం కాదులే... మీ కాళ్లకు మంచి చెప్పులున్నాయి కదా..

వచ్చేశాం.. యిదే పెద్దబండ.. యిక్కడే వరి కళ్ళాలు చేసుకునేది... వుత్తరంగా పెద్ద రాగిచెట్టు.. చెట్టుకింద మొండి గోడలు.. కప్పులేదు.. ఎంగటేసు యేమయినాడు.. ఆయన భార్య, కొడుకులు రమణ, శంకర యేమయినారు..? పోదాం పదా.. యిక్కడే ..రమణతో జతకలిసి పలక వాయించేది నేర్చుకున్నింది..

గుట్టలోకి పోదాం పదా...

పైన యేముంది.. ఆకాశం..

కింద యేముంది... నేల..

యీరాముట్టి యీరాముట్టి ఆడుండే దెవురు..?

యిరుకుమాను..!

విన్పించీ విన్పంచకుండా మాటలు.. కన్పించీ కన్పించకుండా ఆటలు..

యెక్కడో విన్న గొంతులా వుంది.... దాంకులో బూచి ఆడతాండారా..? ఆc...గుంటి మింద యెవురో మనిషి.. యెవరు..? మెల్లగా.. తొందరేం లేదు.. ఆ మనిషి యెక్కడికీ పోడు...

పిల్లల్లేని కొండ్రెడ్డి మామ గదా.. అడుగుల అలికిడి విన్నట్టున్నాడు..

"యెవురాడ..?"

"నేను మామా.."

"నువ్వంటరా..బాగుండావా.. ఎప్పుడొచ్చినావు..?"

"నీ ఆరోగ్యం బాగుందా మామా..?"

"నాకేం..మాను మాదిరిగా వుండా.. చావేరాలా యింగా.."

"యెందుకుమామా అట్లంటావు..?"

"యింగేమనమంటావు..యిట్లా మిడిమేలం కాలం యాడన్నా వుండాదా..? యీ పల్లె నేను పుట్టి పెరిగిండేదేనంటరా....ఆ దోవలు చూసినావా.. యాడన్నా మన్నుందా..అంతా సిమెంటిరోడ్లే కదరా.."

"మంచిదే కదా మామా.. దుమ్మంటకుండా వుంటాది"

"మంచిదా... యెప్పుటికయినా దుమ్ములో కలిసి పోవాల్సిందే గదరా మనం..దుమ్ముంటే తప్పేముందాది..పిల్లకాయలు ఆడుకోవాలంటే యెట్లరా..? చిన్నప్పుడు నువ్వు యెట్లాడుకున్నేవు.. మేము యెట్లాడుకున్నేము.. మన ఆటలమింద సిమెంటు రోడ్లతో సమాధి కట్టేసినార్రా.. జనా వాళ్ళింటికాపక్క బీడు చూసినావా. మనం జిల్లాకోడి ఆడతాంటిమి.. యిప్పుడాడ పిల్లోల్లు ఆడేది లేకుండా పోయాలకు గలీజు గడ్డి అల్లక పోయిండాది.. దాన్ని తాకితే వొళ్లంతా దద్దులు. పుట్టాచెండు ఆడేకాడ చూసినావా..?సర్కార్ ముండ్లచెట్లు బలిసిపోయిండాయి.. నీకేదన్నా దోవలో వొగపిల్లగాడన్నా కన్పించినాడా..?"

"అవును మామా..కనపళ్లా.. యాడికి పోయినారు వోళ్లంతా..?"

"యాడికా.. కొందురేమో టివిల కాడ కుచ్చోనుంటారు.. కొందురేమో కమ్మొరపల్లెకు కిరికెట్టు ఆడను పోయింటారు.. యిపరీతకాలం కాకపోతే మన ఆటలను పూడ్చుకోని యెవునిదో ఆటల కోసరం యెగబడతారంటరా..?"

"ఔనుమామా.. ఆ యిరుకుమాను యెందుకు మూసేసినారు..?"

"దోవ యిరుకంటరా నాయనా...ఆయిరుకు మాను వున్నెప్పుడే నయం.. దోవ యిరుకయినా మనసులు విశాలంగా వుంటాండె.. ఒగరి కష్ట సుఖాలు ఒగరు పంచుకునేటోళ్ళు.. యిరుకుమాను మూసేసి పక్కన యెదల్పు రోడ్డేసినారు.. యెదల్పు రోడ్డంటీ పోవడం రావడం మొదలుపెట్టినాంక మనోళ్ళ మనసులు యిరుకయినాయి.. అట్లాంటి మనుషుల్లో యిరుక్కోని వుండలేక నేనీడ వొగన్నే వుండా.. నాకందురూ పిచ్చంటాండారు.. యెవరికిరా పిచ్చి..?"

వెలుగులు విరజిమ్ముతూ పున్నమి చంద్రుడు యెగబడుతున్నాడు.

యిరుకుమానును తలచుకున్నప్పుడు మామ ముఖంలో నీడలు

